ప్రజాశక్తి

ఆదివారం 10 డిసెంబరు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ప్రజలే అంబాసిడర్లు

వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి సీతారామన్

వార్త మెయిన్‌లో

వికసిత భారత్ సంకల్ప యాత్రలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

బంగారం దుకాణాలపై ఐటి దాడులు

పలు రికార్డులు స్వాధీనం

ఆంజనేయ జ్యుయలరీస్ గేటుకు నో సేల్స్ అని బోర్డు పెట్టిన దృశ్యం

వార్త మెయిన్‌లో

మిర్చిని ముంచిన మిచౌంగ్

- 5 వేల ఎకరాల్లో నీట మునిగిన పంట
- కోతకొచ్చే సమయానికి నీటిపాలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

మిచౌంగ్ తుపాను మిరప పంటను సర్వ నాశనం చేసింది. భారీ వర్షాలతో అధిక శాతం మొక్కలు వాలి పోయాయి. కాయలు, పూత నీటిలో మునిపోయాయి. పూర్తి స్థాయిలో నీరు పోతే కానీ పంట పరిస్థితి చెప్పలేమని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా కాపు కాసే సమయంలో బురద ఉన్న కానీ పంటకు నష్టం చేకూరే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. మరో వైపు నీట మునగడం వల్ల కాయ తెగుళ్ళు, కొమ్మ తెగుళ్ళ వ్యాపించే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉంటే మిరప పంట మొత్తం పూత, పిందె, కాయ మీద ఉంది. ఆగస్టు రెండో వారం నుంచి మొక్కలు నాటడటం ప్రారంభించి సెప్టెంబరు వరకు కొనసాగించారు. అంటే నెలన్నర నుంచి రెండు నెలల పాటు మొక్కలు నాటారు. ముదురు మొక్కలు నాటడం వల్ల జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగించిప్రోలు వంటి ప్రాంతాల్లో ఇప్పటికే మొదటి కోత కూడా చేపట్టారు. సహజంగా మూడు నుంచి ఐదు కోతలు కోస్తారు. ఎకరానికి 2 క్వింటాళ్ల నుంచి 5 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఇదిలా ఉంటే తెగుళ్ళ, వర్షాభావం వంటి ప్రతికూల పరిస్థితులను

కంచికచర్లలో దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

ఎదుర్కొని కోతకు వస్తున్న దశలో పంట నీటి పాలైంది. ఎన్టీఆర్ జిల్లా అంతటా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలు, ఈదురు గాలులకు దాదాపు 20 శాతం నుంచి 25 శాతం పంట తుపాను ధాటికి దెబ్బతినిపోయింది. దీంతో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. లాభాల మాట అటుంచితే పెట్టుబడైనా వస్తుందో లేదోనని ఆందోళనలు చెందుతున్నారు.

ట్యాంకర్లు, బిందెలతో నీటి తడి

ఎన్టీఆర్ జిల్లాలో వరి తర్వాత మిరప అత్యంత ప్రధాన పంట. ఉద్యాన పంటల్లో కూడా మిర్చి ప్రముఖమైనది. ఈసారి సీజన్‌లో జిల్లావ్యాప్తంగా దాదాపు (మిగతా 6లో)

లోక్ అదాలత్‌లో 3085 కేసుల పరిష్కారం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక వెల్లడి

లోక్ అదాలత్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఉమ్మడి కష్ణాజిల్లాలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 3085 కేసులు పరిష్కారించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల ప్రాంగణాల్లో 42 లోక్ అదాలత్ బెంచ్లు ఏర్పాటు చేసి 3085 కేసులు రాజీ ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు. వీటిలో 07 బెంచ్‌లను మచిలీపట్నం కోర్టు ఆవరణలో నిర్వహించినట్లు తెలిపారు. కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో తమ తమ తగాదాలను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకున్నట్లు తెలిపారు. వీటిలో 2403 క్రిమినల్ కేసులు, 162 సివిల్ కేసులు, 204 చెక్ బౌన్స్ కేసులు ఉన్నట్లు తెలిపారు. అలాగే మోటార్ వాహన ప్రమాద క్లెయిమ్‌లకు గాను రూ. 4 కోట్లు నష్టపరిహారంగా ఇప్పించినట్లు తెలిపారు. మచిలీపట్నం కోర్టుల్లో 513 కేసులు, విజయవాడ కోర్టుల్లో 1190 కేసులు, గుడివాడ కోర్టుల్లో 153 కేసులు, నందిగామ కోర్టుల్లో 1910 కేసులు, నూజివీడు కోర్టుల్లో 158 కేసులు, మైలవరం కోర్టుల్లో 150 కేసులు, జగ్గయ్యపేట కోర్టుల్లో 113 కేసులు, బంటుమిల్లి కోర్టుల్లో 30 కేసులు, కైకలూరు కోర్టుల్లో 118 171 కేసులు, గన్నవరం కోర్టుల్లో 60, అవనిగడ్డ కోర్టుల్లో 80, మొవ్వ కోర్టుల్లో 66, ఉయ్యూరు కోర్టుల్లో 33 కేసులు పరిష్కరించినట్లు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామ కష్ణయ్య తెలిపారు.

తుపాను బాధిత రైతులను ఆదుకోవాలి

- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ
- పంట నష్టాలను పరిశీలించిన బృందం

నీరు నిలిచిన వరి పంటను పరిశీలిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, ఆంజనేయులు తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : మిచౌంగ్ తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిలా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్ చేశారు. విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం, అంబాపురం గ్రామాల్లోని వరి పంటకు జరిగిన తీవ్ర నష్టాన్ని శనివారం సిపిఎం బందం పరిశీలించింది. ఈ సందర్భంగా డివి.కృష్ణ మాట్లాడుతూ తుపాను, వర్షాలు తగ్గి నాలుగు రోజులైనా ఈ రెండు గ్రామాల్లోని వరి పొలాల్లో రెండడుగుల మేర వర్షం నీరు నిల్వ ఉందన్నారు. డ్రైనేజీ సౌకర్యం లేక, పొలాల్లో నుండి నీరు బయటకు పోయే మార్గంలేక పంటలు కుళ్లిపోయే దశకు చేరుకున్నాయని వివరించారు. నేలబారున వాలిన వరి కంకులు మొక్కలు మొలిచాయని, దీంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని తెలిపారు.

ఎన్యూమరేషన్ చేయాలని ఎంఎల్ఎ వంశీకి వినతి

గన్నవరం ఎంఎల్ఎ వల్లభనేని (మిగతా 6లో)

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీమతి కోగంటి వసుమతి గారు

భర్త : కోగంటి రాఘవయ్య(లేటు)

మా హృదయఫలకాలపై చెక్కిన సజీవ శిల్పం నీ రూపం, మా జీవన జ్యోతిగా నీవు చూపిన ప్రేమ అజరామరం.

మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధిస్తూ... శోకతప్త హృదయాలతో...

కుమారుడు - కోడలు

కోగంటి రామమోహనరావు-పద్మజారాణి
కోగంటి కృష్ణ మోహన్ రావు (లేటు)-రమాదేవి
కోగంటి జగన్‌మోహన్‌రావు-రజనీకుమారి
కోగంటి విజయ మోహన్-కాంతి శ్రీ

కుమార్తె - అల్లుడు

మేకా శ్రీలక్ష్మి-మేకావెంకట సుబ్బారావు

మనవళ్ళు

ప్రవీణ్ -కృషిత
రఘు, రాజ్ మనోహర్, రాము, రితీష్,
డాక్టర్ మేకా గౌతమ్ ఘోష్,

మనవరాళ్లు

మోపర్తి శ్రావణి -వెంకట నాగసాయి
గోగినేని సాయిగీత - సిద్ధార్థ
వెనిగళ్ళ పూజిత - శ్రీనివాస్
సుంకర ఆషా కిరణ్ -ముఖేష్ చౌదరి

ముని మనవళ్లు

అభిరామ్, అర్జున్,
సాయి హర్ష ఆదిత్య రామ్,

ముని మనవరాళ్లు

మనస్వి, హిమాని, వీక్షజ్ఞ శిఖర
మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ : 10-12-2023 ఆదివారం చల్లపల్లి మండలం, వెలివోలు గ్రామంలోని మా స్వగృహమునందు జరుగును.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కంచికచర్ల : కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కంచికచర్లలో కాంగ్రెస్ నాయకులు వజ్రయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. చెవిటికల్లు రోడ్డు సెంటర్‌లో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సోనియా గాంధీ జన్మదిన కేక్‌ను పలువురు కాంగ్రెస్ నేతలు కట్ చేశారు. దేశానికి ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా ఆమె తణప్రాయంగా తిరస్కరించి, దేశ సేవకోసం పనిచేశారని కొనియాడారు. **తిరువూరు :** అఖిలభారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోని యాగాంధీ 77వ.పుట్టినరోజు వేడుకలు తిరువూరులో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈదే శానికి, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను పలువురు నేత లు కొనియాడారు. **నందిగామ :** కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నందిగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సోనియా జన్మదిన కేక్ ను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలేటి సతీష్ కట్ చేశారు.

పోస్టర్లు చూపిస్తున్న విద్యార్థులు

కెజిబివిలో అవినీతి వ్యతిరేక దినోత్సవం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో రంగాపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అవగాహన సదస్సు జరిగింది. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బోడ్డపాటి దాసు మాట్లాడుతూ అవినీతి పెరిగితే పేదరికం, అశాంతి, హింస, ఆర్థిక మందగమనం, నేర ప్రవత్తి ఆకలి చావులు, ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయన్నారు. పన్ను ఎగవేతలు కలితీ లీలలు ఆన్లైన్ మోసాలు లాంటి సామాజిక ఆరోగ్యానికి పట్టిన తెగులుగా అవతరించాయన్నారు. 2003లో అక్టోబర్ 31వ తేదీన ఐక్య సమితి అవినీతికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి కన్వెన్షన్ ఆమోదించినప్పటి నుండి ఏటా డిసెంబర్ 9వ తేదీన అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఎవరైనా లంచం అడిగితే 14,400కు టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. విద్యార్థులు చేత పోస్టర్లను చదివించారు.

'జగన్‌పాలనలో అభివృద్ధి శూన్యం'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జగన్ పాలనలో అభివృద్ధి శూన్యమని పశ్చిమ టిడిపి నాయకులు ఎంఎస్.బేగ్ విమర్శిం చారు. శనివారం పశ్చిమ నియోజకవర్గంలోని 41వ డివిజన్ భవానీపురం గాలిబ్ షాహిబ్ దర్గా ప్రాంతంలో డివిజన్ అధ్యక్షులు షేక్ సుభాని, క్లస్టర్ ఇంచార్జ్ కరీ ముల్లాహ్, యూనిట్ ఇంచార్జ్ శానం వాణి, సమద్ బాషా, ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేగ్ మాట్లాడుతూ భవానీపురం ప్రాంతంలో ప్రజలకు అవసరమైన కనీస సదుపాయాలు కూడా మృగ్యమయ్యాయని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే వక్ఫ్ ఆస్తులను కబ్జా చేస్తున్నారని, దర్గా అభివృద్ధిని గాలికి వదిలేసారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్. బేగ్ సోదరీ షకీలా బేగం, షేక్ ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

మహిళలు ఉపాధి రంగంలో రాణించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహిళలు అన్ని రంగాలలో అగ్రస్థానంలో ఉంటున్నారని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. నగరంలోని ఎడెల్ గివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి రాజేష్ మాట్లాడుతూ మహిళలకు నాయకత్వం వహించే మార్గాలపై ఒక సర్వే నిర్వహించింది అన్నారు.అందులో మహిళల ప్రాధాన్యత వుందని అయితే ఇంకా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగాలని అన్నారు. దీనిపై ఇప్పటికే అగ్రస్థానంలో ఉన్న మహిళలపై అభిప్రాయాలను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొన్నారు.

మంగొల్లు, వేమవరం గ్రామాల్లో బాలబాట

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని మంగొల్లు, వేమవరం గ్రామాల్లో సిఎఆర్‌డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ డిడి కన్నె బేబీ మాట్లాడుతూ ఈ బాలబాట కార్యక్రమాన్ని 2020 సంవత్సరంలో డాక్టర్ రంజన్ స్థాపించారని ఆయన తరువాత పుల్లగోర ఫ్రాంక్ విశ్వనాథం కొనసాగించడం జరుగుతుందని బడి ఈడు పిల్లలు పాఠశాలల్లోనే చదువుకోవాలని పనులకు వెళ్లకూడదని బాలల విద్యే ఈ స్వచ్ఛంద సంస్థ లక్ష్యమని అన్నారు. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు ఉంటే గురుకుల పాఠశాలలో ఎలా చేర్పించాలి అనే విషయం తల్లిదండ్రులకు తెలియనప్పుడు వారికి అందుబాటులో ఎసిఒ, ఏజీవోలు అందుబాటులో ఉండేలా చూసుకుంటామని పేర్కొన్నారు. విశ్వనాథం జన్మదినాన్ని నిర్వహించి పేద బాల బాలికల 60 మంది తల్లిదండ్రులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామాల పెద్దబాబు ఎసిఒ కోటయ్య ఎజిఒ సమర్పణరావు బాలబాలికల తల్లిదండ్రులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, సంస్థ ప్రతినిధులు

ఎస్ఐకు సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణ ఎస్సైగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన బి.వి.రామారావు విజయవాడ బదిలీ అయ్యారు. ఉక్కు కళావేదికలో జగ్గయ్యపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఆయనకు ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఎస్ఐను పోలీస్ సిబ్బంది, తదితరులు సన్మానించారు. ఉదయభాను మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన శైలిలో వ్యవహరిస్తూ, మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. విధి నిర్వహణ పట్ల అంకిత భావంతో నిబద్ధతతో పనిచేసి పలువురికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. వారు భవిష్యత్తులో మంచి పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐను సన్మానిస్తున్న సామినేని, తదితరులు

ఓట్ల తొలగింపునకు కుట్ర

టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీరాం రాజగోపాల్ నివాసంలో శనివారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజగోపాల్ మాట్లాడుతూ ఓట్ల చేర్పులకు మార్పులకు తొలగింపులకు అధికారుల నిర్ణయించిన గడువు ముగిసిందని, ఇప్పటివరకు కూడా బిఎల్వోలు కానీ అధికారులు కానీ పూర్తిగా ఎక్కడ క్షేత్ర స్థాయిలో పూర్తి విచారణ చేయలేదని అన్నారు. తమకున్న సమాచారం మేరకు అధికార పార్టీ నాయకులు, వాలంటీర్ల ద్వారా తెదేపా సానుభూతి పరుల ఓట్ల తొలగింపు ఫామ్ 7 వేస్తున్నారని, ఓటర్ లిస్టలలో జరుగుతున్న అవకతవకల మీద అవగాహన లేని వారి ఓట్లు కూడా తీసేయాలనీ అధికార పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ఒక ఫామ్ వేయడానికి అర్హులు కాని ఒక్కో వాలంటీర్ ద్వారా గంప గుత్తగా ఓట్లు తొలగించే దుర్మార్గమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎన్నికల అధికారులు ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా, పక్షపాతం లేకుండా పనిచేయాలని కోరుతున్నాం. నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసిన వాలంటీర్ మరియు ఉద్యోగుల మీద వారిని ప్రోత్సహించిన వారి మీద రాష్ట్ర, జిల్లా ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేస్తాం, అవసరమైతే న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని హెచ్చరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, తెదేపా నాయకులు కర్రీ శేషగిరిరావు (చిన్న), సయ్యద్ అన్వర్, షేక్ మాధార్ సాహెబ్, మారేపల్లి సౌరి, కళ్యాణపు సూర్యప్రకాశరావు, పొట్టబతిన. గంగాధర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీరాం రాజగోపాల్

రెండు చోట్ల ఓటు ఉంటే ఫారం 7 వేస్తాం

ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఒక వ్యక్తికి ఒకచోట మాత్రమే ఓటు హక్కు ఉండాలని, తప్పుడు సమాచారంతో వేరే చోట ఓటు కలిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఈసీ హెచ్చరించినప్పట్నుంచి తెలుగుదేశం నాయకుల వెన్నులో వణుకు మొదలైందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారన్న ఆ పార్టీ నాయకుల వ్యాఖ్యల్ని ఆయన తోసిపుచ్చారు. శనివారం జగ్గయ్యపేటలోని వైసిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ ఓటమి భయంతో తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒకచోట మాత్రమే ఓటు ఉండాలనే నిబంధనపై వైసిపి కట్టుబడి ఉందని తెలిపారు. అందులో భాగంగానే రెండుచోట్ల ఓటు ఉన్న వారిని గుర్తించి వారిని తొలగించాలని కోరుతూ ఫాం–7 వేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్‌భవ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : వికసితభారత సంకల్పయాత్ర కార్యక్రమం శనివారం నందిగామ మండలం కేతవీరునిపాడు, పల్లగిరి గ్రామాల్లో జరిగింది. చివరి లబ్ధిదారుల వరకు సంక్షేమ పథకాలు అనే ఉద్దేశంతో పల్లెలే పట్టుకొమ్మలు అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పించారని నందిగామ ఎంపిడిఒ శ్రీనివాసరావు తెలిపారు. ఉజ్వల టు జీరో గ్యాస్ లబ్ధిదారులకు గ్యాస్ స్టవ్‌లు, ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ ఇచ్చి వారికి సన్మానం చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ, వైద్యశాఖ, అగ్రికల్చర్, ఉపాధి హామీ ఎపిఎం, బ్యాంకుల అధికారులు, కార్యక్రమ ఇన్చార్జి గుత్తా బాలకష్ణ. ముక్కపాటి నరసింహారావు, నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, మండల అధ్యక్షుడు గంట వెంకట్రావు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్డులు పంపిణీ చేస్నున్న దృశ్యం

14న షాదీఖానాకు శంకుస్థాపన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని కోదాడ రోడ్డు శాంతినగర్ సమీపంలో రూ.75 లక్షలతో నిర్మించే షాదిఖానా శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను, ఉపముఖ్యమంత్రి, మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి షేక్ అంజాద్ భాషా పాల్గొంటున్నట్లు పట్టణ ముస్లిం మైనార్టీ సోదరులు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు మాట్లాడుతూ తాము ఎంతోకాలం నుంచి ఎదురుచూస్తున్న నుతన షాదిఖానా నిర్మాణం ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కషితో నెరవేరడం సంతోషంగా ఉందన్నారు. ఉదయభాను మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న షాదిఖానా నిర్మాణానికి నెల 14న శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడున్న షాదిఖానా ఇరుకుగా ఉండటంతో నూతనంగా 75 లక్షల రూపాయలతో షాదీఖానా నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

16న'బహుజన రాజ్యాధికార సభ'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఈ నెల 16న జగ్గయ్యపేటలో జరిగే 'బహుజన రాజ్యాధికార సభ'ను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొదమల ప్రభుదాస్ కోరుతూ శుక్రవారం రాత్రి బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం నాయకులతో కలిసి జగ్గయ్యపేట పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుష్పరాజు, ప్రభుదాసులు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, నిత్యావసర ధరలు పెరుగుదల, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుదల మొదలైన విషయాలు ప్రజలకు తెలియజేస్తూ, రానున్న ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని జగ్గయ్యపేటలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు అన్నెపాక పవన్ కార్తీక్, కన్వీనర్ కె వి రత్నం, నియోజకవర్గం నాయకులు ఎస్ కె బాషా పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతీ, యువకులకు సదవకాశం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ పెట్రో కెమికల్ అండ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ వారి సౌజన్యంతో బిసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థల కొలాబరేషన్ ఫోరం రాష్ట్ర చైర్మన్ పి.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్‌బిసిఎఫ్‌డిసి) సౌజన్యంతో పదో తరగతి ఉత్తీర్ణత కలిగి 18 సంవత్సరాల పైబడి 35 సంవత్సరాల వయస్సు గల బిసి యువతి, యువకులకు ప్లాస్టిక్ మౌల్డింగ్‌లో మూడు నెలల పాటు ఉచిత వసతి కల్పించి, భోజన ఏర్పాట్లు గావించి వారికి సర్టిఫికెట్ ప్రదానం చేసి ఉద్యోగం కూడా కల్పిం చనున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9849876866 సంప్రదించాలని తెలిపారు.

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరీముల్లా కుమారుల (హీనసోహైల్) పుట్టినరోజు సందర్భంగా శనివారం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కట్టప్ప పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దశ్యం

'ఆడుదాం ఆంధ్ర' బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 15 నుండి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గం ఆటల పోటీల బ్రోచర్‌ను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శనివారం ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ డిసెంబర్ 15 నుండి ఫిబ్రవరి మూడో తారీకు వరకు జరిగే క్రీడ పోటీల్లో 15 సంవత్సరాల లోపు వారంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలలో గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయి పోటీల నిర్వహణపై ఎమ్మెల్యేతో జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి ఝాన్సీ లక్ష్మి చర్చించారు. టెక్నికల్ ఇంచార్జ్ కబడ్డీ కోచ్ రమణ, నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కోసూరి పూర్ణ, కార్యదర్శి గరికపాటి మారుతి, పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెడన** : ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు సమిష్టిగా కషి చేయాలని ఏపీ రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తనయులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు జోగి రాజీవ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలోని మీటింగ్ హాల్లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణ పై జోగి రాజీవ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, క్రీడా సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆడుదాం ఆంధ్ర క్రీడ సంబరాల పోస్టర్లను జోగి రాజీవ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జోగి రాజీవ్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన యువతి, యువకులు, విద్యార్థులు తమ వార్డ్ వాలంటీర్లను సంప్రదించి సచివాలయాల్లో లేదా ఆన్లైన్ పద్ధతిలో పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాస్థాయి క్రీడా శాఖ అధికారిని ఝాన్సీ, పెడన ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు, పెడన ఏఎంసీ చైర్మన్ గరికపాటి చారు మతి రామానాయుడు, జడ్పిటిసి సురేష్ పాల్గొన్నారు.

12 నుంచి అంగన్వాడీల నిరవధిక సమ్మె

- ఎపి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి ఎ. రమాదేవి

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : డిసెంబర్ 12 నుండి జరిగే అంగన్‌వాడీల నిరవదిక సమ్మెకు మద్దతు ఇవ్వాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స జిల్లా కార్యదర్శి ఏ రమాదేవి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లా డుతూ దేశంలో మాత మరణాలు శిశు మరణాలు తగ్గించడానికి పోషకాహారం అందించటానికి పిల్లల సమగ్ర అభివద్ధి పథకం ఐసిడిఎస్ మంచి కషి చేస్తుందని అటువంటి ఈ పథకానికి మరింత బలోపేతం చేస్తామని ప్రకటించిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దానికి తగినంత నిధులు కేటాయించకుండా ప్రైవేట్ సంస్థలకు అప్ప చెపుతోందన్నారు. అలాగే రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం పోషక ఆహారం సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా జాప్యం చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి, ఐఎన్‌టిసియు నాయకులు చంద్రశేఖర్ ,బిఎస్ఎన్ఎల్ నాయకులు ఎండి యునాస్ సిఐటియు జిల్లా కోశాధికారి బి సుబ్రహ్మణ్యం,ప్రజా సంఘాల నాయకులు మిడ్ డే మీల్స్ స్కూల్ స్లిప్పర్స్ ఎం పద్మ జి వెంకటేశ్వరమ్మ సిహెచ్ సీత ,ఎం భవాని,సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎ. రమాదేవి

అన్ని రంగాల్లో రాణించాలి : మంత్రి

ప్రజాశక్తి కంచికచర్ల : సమాజంలో మాలలు రాజకీయంగా, ఆర్థికంగా, అన్ని రంగాల్లో రాణించేందుకు ఐక్యత గా ఉండాలని శాసన మండలి ఛైర్మన్ మోషెన్ రాజు, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. కంచికచర్లలో శనివారం రాత్రి మాలల ఆత్మీయ సభ విశ్రాంత ఉపాధ్యాయులు పిల్లి జయరాజు అద్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మోషెన్ రాజు, మేరుగ నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలు రాజకీయంగా ఏ పార్టీ లో ఉన్నా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మాలలకు జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివద్ధిలో మాలలు పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకరరావు, గోపాలపురం ఎమ్మెల్యే వెంకట్రావు, అమర్లపూడి శేఖర్, వీరులపాడు జడ్పీటీసీ కీర్తి సౌజన్య, తదితరులు పాల్గొన్నారు

నీట మునిగిన పొలాల పరిశీలన

గుడ్లవల్లేరులో..

మచిలీపట్నంరూరల్‌లో పంట పరిశీలిస్తున్న పేర్ని కృష్ణమూర్తి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కౌతవరం వేమవరం, వడ్లమన్నాడు, రెడ్డిపాలెం, గాదెపూడి గ్రామాల్లో నీట మునిగిన పొలాలను, రోడ్లపై రైతులు ఆరబెట్టుకుంటున్న ధాన్యాన్ని గుడివాడ టిడిపి పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలన్నారు. మునిగిపోయిన అపరాల పంటల వివరాలు సేకరించి బాదిత రైతులకు విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయాలి కోరారు. క్రాప్ ఇన్సూరెన్స్ వెంటనే విడుదల చేసి లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్లమన్నాడు టిడిపి గ్రామ అధ్యక్షులు పెన్నేరు రమేష్ బాబు, గాదెపూడి టిడిపి అధ్యక్షులు రావి సారథి, బండ మురళి నాంచారయ్య, కాగిత విజయ సారథి, పండే కోటి నాగులు, తోట హనుమ, లింగం జార్జ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించి, తడిసిన ధాన్య కొనుగోలుతో పాటు మినుము విత్తనాలు ఉచితం గా అందచేయాలని టీడీపీ నాయకులు దేవినేని గౌతమ్, కుప్పాల అంజిబాబు డిమాం డ్చేశారు. కడవకొల్లు, వీరవల్లి, గండిగుంట గ్రామాల పరిధిలో ఇప్పటికీ నీటిలో నాను తూఉన్న వరిపంట, పొలాల్లో నిలిచిఉన్న నీటిలో తేలియాడుతున్న వరిపనలను పార్టీ నాయకులతో కలసి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ డ్రైన్లు, కాల్వల నిర్వహణ చేపట్టక పోవడంతో వర్షాలకు పొలాలు ముంపుకు గురై రైతులు పంటలు నష్టపోతు న్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ప్రకతి ప్రకోపంతో రైతులను తీవ్రంగా నష్టపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు నష్టపోయిన రైతుల వ్యదలు చూస్తుంటే గుండెచెరువు అవుతుందని విచారం వ్యక్తంచేశారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్** : బందరు మండలం ఆరిసే పల్లి, చిట్టి పాలెం గ్రామాల్లో తుఫాను వల్ల దెబ్బతిన్న పడిపోయిన వరి పొలాలను శనివారం టిడిపి నాయకులు పరిశీలించారు. తడిసిన రంగు మారిన ధాన్యాన్ని షరతులు లేకుండా ప్రభుత్వమే కోనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి పి వి ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొల్లేరు సత్యనారాయణ,ఆళ్ల మాధవ, జనసేన పార్టీ నాయకుడు, వేమన రామ కిషోర్ రైతులు మురాల శ్రీనివాసరావు, చండిక పుల్లయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి -మొవ్వ** : మండలంలోని కాజ శివారులో నీట మునిగిన పంట పొలాలను ఆర్బీకే చైర్మన్ పేకేటి సీతారా మరెడ్డి , ఐ సి ఆర్ పి. గోకపైకనకదుర్గ తదితరులు పరిశీలించారు. తమను ఆదుకోవాలని రైతులు, కౌలు రైతులు గోకపై మోహనరావు, గోకపై రత్నారావు, పాతపాటి రవి, రాయవరపు నాగరాజు, వేల్పూరు వెంకయ్య కోరారు.

పంటలు పరిశీలించిన పేర్ని కృష్ణమూర్తి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మైచౌంగ్ తుఫాన్ సందర్భంగా పెదపట్నం తపసిపూడి,కానూరు గ్రామాలలో నష్టపోయిన పంటలను శనివారం జోనల్ ఇంచార్జి పేర్ని క్రిష్ణమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామర్శించి త్వరలోనే రైతు భరోసా కేంద్రం ద్వారా అధికారులు నష్టపోయిన పంటను పరిశీలించి వారికి నష్టపరిహారం వచ్చేలా చర్యలు చేపడతారని రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లంకె వెంకటేశ్వరావు కష్ణాజిల్లా వైఎస్ఆర్ పార్టీ రైతు విభాగము అధ్యక్షులు శ్రీకాకుళం బాబు ,కష్ణాజిల్లా కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గడిదేసి బాల యేసు, చందన మస్తాన్ బాబు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సలహాదారులు లెల్ల జోజి పాల్గొన్నారు. **ప్రజాశక్తి కోడూరు** : తుఫాను తాకిడికి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి పంట నష్టం అంచనా వేయడం లోను వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని కోడూరు మండలం మాజీ జెడ్పిటిసి సభ్యులకు బండే శ్రీనివాసరావు అన్నారు. శనివారం కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో తుఫాను ప్రభావంతో నేలకి కోరిగిన పంట పొలాలను స్థానిక టిడిపి జనసేన నేతలతో కలిపి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉల్లి శేషగిరి, గోగినేని సోమశేఖర రావు ,పిల్లి మల్లికార్జున రావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్ ,ఉప్పాల పోతురాజు, బొడ్డు వెంకన్న పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి.** ప్రకతి విపత్తుల సమయాలలో నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి దేశవ్యాప్తంగా ప్రత్యేక చట్టాలను రూపొందించి, వ్యవసాయ విపత్తు నిధిని ఏర్పాటు చేయాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటించి తుఫాను వల్ల తీవ్రంగా దెబ్బతిన్న పంట పొలాలను సురేష్ బాబు సందర్శించి రైతులను పరామర్శించారు. ఈసందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తరచూ జరిగే ప్రకతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవటానిక ప్రత్యేక వ్యవసాయ విపత్తు నిధిని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. తుఫాను వల్ల నష్టపోయిన రైతుల ఆవేదన ,మానసిక క్షోభ తనను తీవ్రంగా కలచివేసిందని సురేష్ బాబు తెలిపారు. ప్రభుత్వాలు రైతులను ప్రకతి విపత్తుల నుండి కాపాడి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తే దేశంలో పలువురు నిరుద్యోగులు వ్యవసాయం వైపు ఆకర్షితులై తద్వారా దేశంలో నిరుద్యోగ సమస్య తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, రైతులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

ఫల్టీ కొట్టిన కారు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం చిన్న అవుటపల్లి పిన్నమనేని సిధార్ధ ఆసుపత్రి వద్ద కారు ఫల్టీ కొట్టిన సంఘటన శనివారం జరిగింది. ఏలూరు నుండి విజయ వాడ వైపు వెళ్తున్న కారు ముందు వెళ్తున్న బైక్‌ను తప్పించ పోయి అదుపుతప్పి బోల్తా పడింది. కార్ లో ప్రయాణి స్తున్న ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాలకు గురయ్యారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

ప్రజాశక్తి-ఘంటసాల : రోడ్డు ప్రమాదంలో ఓ వద్దుడు తీవ్ర గాయాలపాలైన సంఘటన చోటుచేసుకుంది. అందిన సమాచారం ప్రకారం ఘంటసాల మండలం కొడాలి ప్రధాన సెంటర్లో కొత్తపల్లి గ్రామానికి చెందిన వృద్ధునికి ఆర్టీసీ బస్సు తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో వృద్ధుని కాలు విరిగినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై కుడిపూడి శ్రీనివాసు సిబ్బందిని పంపి బాధితునికి ఆసుపత్రికి తరలించారు.



రెడ్ క్రాస్ ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని జరుగువాని పాలెం గ్రామంలో తుఫాను ప్రభావంతో పూరిల్లు కుప్పకూలి నష్టపోయిన అప్పికట్ల లంకేశ్వరరావు కుటుంబ సభ్యులకు కోడూరు మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ఆర్థిక చేయూతను అందించారు. కష్ణాజిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ వారు అందించిన వంట సామాగ్రి, స్థానిక శాఖ సభ్యుల సహకారంతో నిత్యవసర సరుకులు, కోడూరు మండల మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు అందించిన 25 కేజీల బీపీటీ బియ్యాన్ని బాధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, శాఖ సభ్యులు జొన్నా రవిశంకర్, కొండవీటి సురేష్, గోనా వేణు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : రైతులు ఎవ్వరూ అధైర్య పడద్దని తుఫాను లో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ తెలిపారు.శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. గన్నవరం నియోజకవర్గంలో తుఫాను వల్ల వరి, మినుము, మిర్చి, పత్తి, వేరుశనగ పంటలు దెబ్బతిన్నాయని, వ్యవసాయ అధికారులు ఇప్పటికే ప్రాథమిక అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించారని పేర్కొన్నారు. గ్రామాలలో పొలాల్లోకి వెళ్లి వాస్తవంగా పరిస్థితులను పరిశీలన చేసి నష్టాల జాబితాలను తయారు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. వర్షం వల్ల నీటమునిగిన పొలాల పరిస్థితి తులను ఎప్పటికప్పుడు వ్యవసాయ, రెవిన్యూ శాఖ అధికారులతో సమీక్షిస్తూ వివరాలు సేకరిస్తున్నారు. నియోజకవర్గంలో పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం చేసేవిధంగా కలెక్టర్ తో మాట్లాడినట్లు వివరించారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి

53వ డివిజన్లో అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 53వ డివిజన్‌లో శనివారం మాజీ మంత్రి, పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు స్థానిక ప్రజలు, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి డివిజన్‌లో జరుగుతున్న అభివద్ధి పనులను పర్యవేక్షించారు. డివిజన్‌లో అభివద్ధి పనులు పరిశీలించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అభివద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులకు తగిన సూచనలు అందించారు. త్వరితగతిన అభివద్ధి పనులు పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు, డైరెక్టర్ దేరంగుల రమణ చాంద్, మతీన్, బాజీ బాబా తదితరులు పాల్గొన్నారు.

చదరంగం విజేత హరీష్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎన్టీఆర్ జిల్లా చదరంగం పోటీలు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదికగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు జిల్లా మారుమూల ప్రాంతాల నుంచి సుమారుగా 90 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలు చిన్నారులకు సీనియర్ క్రీడాకారులకు నువ్వా నేనా అనే విధంగా రసవత్తరంగా సాగాయి. ముగింపు కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ దాసరి శ్రీనివాసరావు, జిల్లా ఎస్ జి ఎఫ్ అసిస్టెంట్ సెక్రటరీ తోట అజయ్ కుమార్ పాల్గొని చదరంగం ఆడటం వల్ల విద్యార్థిని విద్యార్థులు అపారమైనటువంటి జ్ఞానం, జ్ఞాపకశక్తిని తెలివితేటలు కలిగి ఉంటారన్నారు. **విజేతలు :** పుచ్చలపల్లి హరీష్ సాయిరాం 5.5/6పాయింట్లతో ప్రథమ, ఎస్ఎస్‌డి.సుబ్రహ్మణ్య శర్మ 5.5/6 పాయింట్లతో ద్వితీయ, ఎన్ ప్రీతం దర్శన్ 5.5/6 పాయింట్లతో తతీయ స్థానంలో ఒకే పాయింట్ల తో ఉండటం వలన స్విస్ ప్రోగ్రెస్ బ్రేక్ స్కోర్ ఆధారంగా మొదటి రెండవ తతీయ స్థానాలలో నిలిచారు అని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్ పాషా, మందుల రాజీవ్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు, క్రీడాకారులకు రూ.15వేలు నగదు పారితోషికంతో పాటు ట్రోఫీలు మెడల్స్ సర్టిఫికెట్స్ ముఖ్య అతిథుల ద్వారా బహుకరించి వారికి అభినందనలు తెలిపారు.

అస్తవ్యస్తంగా పిఎన్‌టి కాలనీ

ప్రజాశక్తి - సింగ్ నగర్ : విజయవాడ అజిత్ సింగ్‌నగర్ డాబా కొట్లు రోడ్డులో స్టేడియం కార్నర్ దగ్గరలో గల పిఎన్‌టి కాలనీని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది కానీ ఇప్పుడు అవి నిరుపయోగంగా ఉండటంతో డంపింగ్ యార్డ్‌లా మారిపోయింది చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులు చెత్తను తీసుకు వచ్చి పిఎన్‌టి కాలనీలో వేస్తున్నారు. కాలనీ మొత్తం తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. దీనితో చెత్త ఇక్కడ వేయటం వలన దుర్వాసన వస్తుందని అంటు వ్యాధులు రాకుండా చెత్త తొలగించాలని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్త తొలగింపు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

తుమ్మచెట్లతో కాలనీ

చెత్తతో నిండిన దృశ్యం

దేవాలయాన్ని నిర్మించాలి : తిరుపతి అనూష

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం చర్చిసెంటర్‌లో గతంలో తొలగించిన శ్రీకనకమహాలక్ష్మి దేవాలయాన్ని తిరిగి అదే ప్రాంతంలో నిర్మించే విషయాన్ని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మర్చిపోవడం సరైందికాదని 42వ డివిజన్ జనసేన అధ్యక్షురాలు తిరుపతి అనూష విమర్శించారు. గతంలో దేవాలయం తొలగించిన ప్రాంతంలో దేవాలయం ఫోటోలతో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో పడేసిన దేవాలయాలను తిరిగి నిర్మించామని వైసీపీ ఎమ్మెల్యే వెలంపల్లి చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఇన్ని దేవాలయాలను నిర్మించి, శ్రీ కనకమహాలక్ష్మీ దేవాలయాన్ని నిర్మించటానికి మాకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గతంలో శ్రీ కనకమహాలక్ష్మి దేవాలయం నిర్వాహకులు తిరుపతి సురేష్, పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేవాలయం కోసం దేవాలయ నమూనాతో నిరసన తెలియచేస్తున్న అనూష

లోక్ అదాలత్‌లో పలు కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - మైలవరం : జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వివిధ కేసులకు సంబంధించి 688 కేసులు పరిష్కారమైనట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, మైలవరం జూనియర్ కోర్టు జడ్జి ఎం.శైలజ తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలో శనివారం లోక్ అదాలతను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, బ్యాంకు కేసులను పరిష్కారం చేసుకుంటే సమయం, డబ్బు ఆదా చేసుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు పావులూరి పద్మశ్రీ, ప్రధాన కార్యదర్శి బుద్ధారపు వెంకటరావు, న్యాయవాదులు వీటి కిషోర్, మధు ఆంజనేయులు, ఓర్సు శ్రీనివాసరావు, ముల్లంగి రవికుమార్, ఎం శరత్ బాబు కక్షిదారులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామలో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో బాధితురాలికి లక్ష రూపాయల సాయం అందజేశారు. చటాన్నవరం గ్రామానికి చెందిన ప్రత్తిపాటి లక్ష్మికి భాస్కరరావు నోట్ బాకీ కింద లక్ష రూపాయల నష్టపరిహారం అందజేశారు. అడిషనల్ జడ్జి రియాజ్, న్యాయవాది దర్శి అర్జున, న్యాయవాదులు మణిబాబు, సైదా తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరులోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం న్యాయమూర్తి మోతీలాల్ అధ్యక్షతన జరిగిన మెగా లోక్ అదాలత్‌లో 776 కేసుల్లో కక్షిదారులు రాజీ పడినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్ధన రావు, ప్రధానకార్యదర్శి అంకిరెడ్డి అంజనరెడ్డి తెలిపారు. సివిల్ 21, క్రిమినల్ 755 కేసుల్లో ఈ వర్గాల వారు మాజీ వాడటంతో పరిష్కారమైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపిపి షేక్ సడేమియా, లోక్‌అదాలత్ సభ్యుల షేక్ సుబాని, ఎజిపి మాలావత్ రాము, ఎసిపి రమేష్, సిఐ అబ్దుల్ నబీ, సీనియర్ న్యాయవాదులు మాకరాజు రాంమోహన్ రాజు పాల్గొన్నారు.

మైలవరంలో...

నందిగామలో...

తిరువూరులో...

ఆదరణకు నోచని మినీ పార్కు

ప్రజాశక్తి - నందిగామ : విజయవాడ తర్వాత నందిగామ పట్టణం అభివద్ధి చెందుతుంది. నందిగామ పట్టణంలో 60 వేల జనాభా ఉన్నారు. సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసింది. వందకు పైగా అపార్టుమెంట్లు వున్నాయి. కాని సౌకర్యాలు కలిగిన పార్కులు నందిగామలో లేవు. మహిళలు, పిల్లలు, వద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు సందర్శకులు తో కళకళలాడిన నందిగామ మిని పార్కు ప్రస్తుతం సౌకర్యాలు లేకబోసిపోతుంది. చిన్నారులు సందడిగా ఆడుకునే ఆట వస్తువులు తుప్పు పట్టి మూలకు చేరాయి. ఆహ్లాదం కరువై కళావిహీనంగా మారింది. మిని పార్కు కు సందర్శకులు ముందుకు రావడం లేదు. అధికారులు పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వం హయాంలో నందిగామ జిల్లా పరిషత్ పాఠశాల లో 15 సెంట్ల స్థలంలో జడ్పి నిధులు 5 లక్షల రూపాయలు, నందిగామ మున్సిపాలిటీ మూడు లక్షల రూపాయల వ్యయం తో అభివద్ధి చేశారు. చిన్నా రులు ఆడు కునేందుకు ఆట పరి కరాలు, ఆహ్లాదం కోసం మ్నొక్కలు నాటకాలు. పార్కు మధ్య లో బుద్ధుడి విగ్రహం ఏర్పాటు చేశారు. గత నాలుగు సంవత్సరాలు గా నిర్వహణ కొరవడటంతో స్వరూపము కోల్పోయింది.

మూలకు చేరిన ఆట వస్తువులు

పిల్లలు కోసం ఏర్పాటు చేసిన పరికరాలు తుప్పు పట్టాయి. జారుడు బల్ల దెబ్బతినడంతో ఆడుకునేందుకు ఎక్కిన పిల్లలు గాయపడుతున్నారు. రెండు ఉయ్యాలు మూలన పడ్డాయి. రంగుల రాట్నం పాడైటంది. గ్రీనరీ మొక్కలు సక్రమంగా నీళ్ల పోయక కళా విహీనంగా మారాయి. పార్కు పురపాలక కార్యాలయం పక్కనే ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి కొత్త ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైన పాలకులు, అధికారులు స్పందించి పార్కులు అభివద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నందిగామ మినీ పార్కులో నిరూపయోగంగా పడివున్న ఊయల రాళ్లు

పార్కు లో మొలిచిన పిచ్చిమొక్కలు

రూపురేఖలు కోల్పోయిన పార్కు

హోటల్ ప్రారంభించిన ఎంఎల్‌సి అరుణ్‌కుమార్

బాబాయ్ హోటల్ ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం విజయ టాకీస్ సమీపంలో వైసిపి నాయకులు షేక్ రసూల్ – కష్ణ కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన బాబాయ్ బిర్యాని హెూటల్‌ను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. యాజమాన్యం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, నందిగామ వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి కూలిన స్థలాన్ని చూపుతున్న దేవినేని ఉమా

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: ఉమా

ప్రజాశక్తి మైలవరం: ముత్యాలంపాడు, కందులపాడు వద్ద బుడమేరుపై బ్రిడ్జి నిర్మాణ పనులు లోప భూయిష్టంగా చేయటం వల్లే బ్రిడ్జి కూలిందని అనుమతులు ఎవరు ఇచ్చారో నిర్మాణం ఎవరు చేశారో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. జి కొండూరు మండలంలోని ముత్యాలంపాడు కందులపాడు మధ్య పడిపోయిన కాజ్‌వేను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఉన్న బ్రిడ్జిని భ్రష్టు పట్టించారని అవినీతి బాగోతం బయటపడుతుందని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజల ప్రాణాలకు ఏ ఇబ్బంది కలిగినా వసంత కష్ణ ప్రసాద్ ఏ వన్ ముద్దాయి అని అన్నారు.

ఆలయ పనులను పరిశీలించిన ఇఒ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానానికి రెండో శనివారం, అమ్మవారి దర్శనార్థం యాత్రికులు విశేషంగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహనాధికారి కొండపైన పలు ప్రసాదం కౌంటర్లు, ప్రసాదములు, టెంకాయలు కొట్టు ప్రదేశం, మల్లేశ్వరాలయం వద్దకు చేరుకొని పరిశీలించారు. చండీ యాగశాల, శానిటేషన్, శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయం వద్ద జరుగుచున్న పనులను పరిశీలించి, మెరుగైన సదుపాయాల కొరకు ఆలయ అధికారులకు, సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. కార్తీక మాసం సందర్భంగా దేవస్థానంలో 9 గంటల నుండి మ 12 గంటల వరకు సహస్రలింగార్చన జరిగింది. నటరాజ స్వామీ ఆలయం పక్కన దీపారాధన సేవ నిర్వహించారు.

ధాన్యానికి మొలకలు....రైతులు గగ్గోలు

• నీటిలోనే నానుతున్న పొలాలు • ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి -మొవ్వ : 'మిచౌంగ్' తుఫాను కారణంగా మూడు రోజులు పాటు కురిసిన వర్షాలు తో మునిగి పోయిన వరి పొలాలు శనివారం నాటికి కూడా ముంపు నుంచి తేరుకోలేదు. వర్షాలు తగ్గి నాలుగు రోజులు అవుతున్నా కాజ శివారు మట్ల మాలపల్లిలోని దాదాపు వెయ్యి ఎకరాల్లో వరి పంట పొలం మోకాళ్ళ లోతు నీటిలోనే కొట్టుమిట్టులాడుతున్నాయి. రామాలయం వెనక గల స్తంభాల దొడ్డి,అవిరిదొడ్డి, దొంగల దొడ్డి, తుమ్మల చేను తదితర ప్రాంతాలలో డ్రైను, పంట బోదులు పూడిపోవడంతో వర్షం ఆగిపోయి 96 గంటలు దాటి నీరు నిలవ ఉండటంతో వరి పంట కుళ్ళిపోయి దుర్వాసన వస్తుందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలోసాగు చేసిన ఎం .టి. యు 1318, ఎం. టి.యు.వరి కంకులు మొలక వచ్చింది. దీనితో వేలాది రూపాయలు వెచ్చించి సాగుచేసిన రైతులు, కౌలు రైతులు దెబ్బతిన్న పంటను ఏమి చేయాలో తెలియక సతమతమవుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రులు, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పంట దెబ్బతిన్న రైతులను ఆదుకుంటామని చేస్తున్న ప్రకటనలు ప్రచారానికే పరిమితమైయ్యాని, పంట నష్టం అంచనాలువేయటానికి వ్యవసాయ అధికారులు ఏ విధమైన జీవోలు రాలేదనే కుంటి సాకుతో తమను ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికికూడా వ్యవసాయ శాఖ అధికారులు ముంపు పాలైన వరి పొలాలను చూడటానికి రాలేదంటే వారికి రైతుల పట్ల, వ్యవసాయం పట్ల ఉన్న సవతి తల్లిప్రేమ వెల్లడవుతోందని పలువురు బాధిత

రైతులు అధికారులు వైఖరిని నిరసిస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్. రఘు

మతతత్వ పార్టీల ఓటమే లక్ష్యం : ఆర్.రఘు

ప్రజాశక్తి-చల్లపల్లి : మతతత్వ పార్టీ ఓటమే లక్ష్యంగా కమ్యూనిస్టులు పనిచేస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ రఘు అన్నారు. స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవనంలో శనివారం జరిగిన మండల పార్టీ కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శిల సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు ల బలోపేతానికి ప్రతి కార్యకర్త కషి చేయాలని సూచించారు. నేడు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను శాఖ సమావేశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మహమ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, జిల్లా పార్టీ సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, శాఖ కార్యదర్శిలు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

పొదుపు ఖాతాల ఉపయోగాలపై అవగాహన

ప్రజాశక్తి-పెదపారుపూడి : ప్రతిఒక్కరూ కూడా పొదుపు ఖాతాలు ఓపెన్ చేయాలని పిఎసిఎస్ అధ్యక్షుడు మూల్పూర్ నరేంద్ర అన్నారు. శనివారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వారి ఆధ్వర్యంలో డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు సహకార కేంద్ర బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాలు, పొదుపు ఖాతాపై కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. ఈ ఒదర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా పొదుపు ఖాతా తెరవాలని, పొదుపు ఖాతా కలిగి ఉండడం వలన అనేక లాభాలు పొందవచ్చన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా, యోజన అటల్ పెన్షన్ యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు, నగదు రహిత లావాదేవీలు తదితరాల వల్ల కలిగే లాభాలపై కళాజాత బందం ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్రాంచ్ మేనేజర్, సెక్రటరీ, సిబ్బంది వై వీరయ్య, రవితేజ పాల్గొన్నారు.

బాలకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : కౌలు రైతు పల్లపోతు బాలకృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం కృష్ణా జిల్లా నాయకులు అన్నే సుబ్బారావు అన్నారు. శనివారం ఉయ్యూరు మండలం ముదునూరు గ్రామానికి చెందిన కౌలు రైతు బాలకృష్ణ పది ఎకరాలు కౌలు తీసు కుని బ్యాంకులో గోల్డ్ లోన్ ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలకి 10 లక్షలు తీసుకొని వ్యవసాయానికి ఖర్చు పెట్టాడు. ఇటీవలే వచ్చిన తుఫాన్ పది ఎకరాలు వరి పొలం నీట మునిగింది. దీంతో ఏం చేయాలి అన్న దిగులతో అప్పులు ఎలా తీర్చాలని దిగులుతూ ఎవరు లేని సమయంలో ఇంట్లో బాలకష్ణ ఫ్యాన్ కి ఉరి వేసుకుని చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు సుబ్బారావు మాట్లాడుతూ నష్టపోయిన బాలకష్ణ కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సమస్యను జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్ మాజీ సర్పంచి పల్లపోతు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు సూరిబాబు నాగబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'కు కమిటీల ఏర్పాటు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటును పటిష్టంగా నిర్వహించేందు కోసం జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ప్రకారం జిల్లా స్థాయి నిర్వాహక కమిటీలో జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ అధికారి పి జాషువా, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో సహా మొత్తం 27 మంది వివిధ శాఖల జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారు.అలాగే సాంకేతిక కమిటీలో ఉమ్మడి కష్ణ జిల్లా క్రీడల ప్రాధికార సంస్థ సీఈఓ యూ. శ్రీనివాసరావు, కోచ్ లతో సహా 10 మంది సభ్యులు ఉంటారు. వీరంతా కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, ఖోఖో క్రీడల నిర్వహణకు అవస రమైన సాంకేతికతను అందించడంతోపాటు క్రీడా సా మాగ్రి ఎప్పటికప్పుడు పరిశీలిస్తారు. అలాగే నియోజక వర్గ, మండల స్థాయిల్లో కూడా నిర్వాహక, సాంకేతిక కమిటీలను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.నియోజకవర్గ స్థాయిలో నిర్వాహక కమిటీలో ప్రధానంగా ఆయా రెవెన్యూ డివిజన్ అధికారులు, డిఎల్డి వోలు, డి టి డబ్ల్యూఓ, వయోజన విద్య ఉపసంచాలకులు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.మండల స్థాయి నిర్వాహక కమిటీలో సంబంధిత తహసిల్దారు, మునిసిపల్ కమిష నర్లు, ఎంపీడీవో, ఎంఈఓ, ఎస్సైలు ఇతర అధికారులు సభ్యులుగా ఉంటారు. ఆడుదాం ఆంధ్ర టోర్నమెంటును నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఈనెల 15వ తేదీ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి 3 వ తేదీ వరకు ప్రభు త్వ సెలవులు, పండుగలు మినహాయించి 51 రోజులపాటు గ్రామ వార్డు సచివాలయ స్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో సజావుగా నిర్వహించాలన్నారు.

టిడ్కో గృహాలకు తాగునీటి కోసం నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ టిడ్కో కాలనీలో కొన్ని గృహాలకు తాగు నీటి సదుపాయం లేక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం నిరసన చేశారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజని మాట్లా డుతూ ఈ కాలనీలో అధికారులు త్రాగునీరు అందించే సమయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. సరియైన సమయ పాలన లేకుండా తాగునీరు అందించడం వల్ల రోజువారీ పనులు చేసుకోవడానికి వెళ్ళేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి సరియైన సమయాన్ని తెలియజేసి అందరికీ అందుబాటులో ఉండే సమయంలో తాగునీరు అందించాలన్నారు. కాలనీలో ఎక్కడి చెత్త అక్కడే ఉంటుందని, అలాగే డ్రైనేజీ కూడా పరిశుభ్రంగా లేకపోవడం వల్ల దోమలు ఎక్కువై వాటి వల్ల ప్రజలకు విషజ్వరాలు వస్తున్నాయని వెంటనే డ్రైనేజీ వ్యవస్థ పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్ కొండ, దాసరి నాంచారమ్మ, శంషాద్ బేగం, విజయలక్ష్మీ, ఉషా, నాగమణి, సింహాచలం, అభిమున్నీసా, తదితరులు పాల్గొన్నారు.

నిరసన చేస్తున్న మహిళలు

అంగన్వాడీ వర్కర్‌కు న్యాయం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - గుడివాడ : అంగన్వాడీ వర్కర్ ప్రమాదానికి కారణం అధికారులేనని, వర్కర్‌కు తగిన న్యాయం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు డిమాండ్ చేశారు. గుడివాడ సిఐటియు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ రాష్ట్రవ్యాప్తంగా 8వ తేదీన సమ్మెకు పిలిపునిచ్చారన్నారు. కానీ అధికారులు మాత్రం రాత్రి కూడా సెంటర్ తీయాలని ఈనెల 7వ తేదీన హడావుడి చేయడంతో గుడివాడ నియోజకవర్గం నందివాడ మండలంలో జొన్నపాడు గ్రామంలో పనిచేసే అంగనవాడి వర్కర్ రాత్రిపూట సెంటర్ కెళ్ళి సెంటర్ తీసి తాళాలు వేసి మళ్లీ తిరిగి వచ్చే సందర్భంలో వాళ్ళ అబ్బాయి బండి మీద వస్తూ అంగన్వాడీ వర్కర్ ప్రమాదానికి గురి అయిందన్నారు. ఈ సందర్భంలో గుడివాడ ఆసుపత్రి నుంచి విజయవాడ ఆస్పత్రికి తరలించారు. సెంటర్ ఇచ్చిన విధి విధానాలు ప్రకారం పగలు తీయాల్సిన సెంటర్‌ని రాత్రి అధికారులు ఒత్తిడి చేసి తీయించడం వల్లే ఈ ప్రమాదం జరగడానికి ప్రధాన కారణం అన్నారు. అంగన్వాడి అధికారులే కారణమని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఆవిడకి వైద్యానికి అయ్యే ఖర్చు ప్రభుత్వం భరించాలని డిమాండ్ చేశారు.దీనిమీద ప్రభుత్వ స్పందించి ఆమెకు తగిన న్యాయం చేయకపోతే పోరాటాన్ని ఉధతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసుమతి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రతినిధులు

వసుమతి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల పరిధిలోని వెలివోలు గ్రామంలో ఇటీవల మృతి చెందిన కోగంటి వసుమతి కుటుంబ సభ్యులను శనివారం పలువురు పరామర్శించారు విజయవాడకు చెందిన ఏ వన్ కాంట్రాక్టర్ దేవాభక్తుని దుర్గా నాగేశ్వర ప్రసాద్, ఆర్ అండ్ బి విశ్రాంత ఏఈ మన్నే రామారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా టిడిపి నాయకులు రాకేష్ తదితరులు పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు

ఎకరానికి రూ.30 వేలు ఇవ్వాలి

పామర్రు : తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పామర్రు మండలంలో సిపిఎం, కౌలు రైతు సంఘం కార్యకర్తలు పాడైన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ముల్లపూడి విల్సన్, కౌలు సంఘ నాయకులు కాటూరి నాగభూషణం, కొక్కిలిగడ్డ లక్ష్మణరావు, ఆదిశేషు, మండేలా ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పంటలు పరిశీలిస్తున్న నాయకులు

ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు ఉత్సాహ భరితంగా జరుగుతున్నాయి. పోటీలలో పాల్గొన్న జట్లు ఒకరికొకరు నువ్వా నేనా అన్నట్లుగా ఆడుతున్నారు.పోటీలలో విశాఖపట్నం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, ప్రకాశం, ఎం. సి.ఎఫ్ విజయవాడ జట్లు పాల్గొన్నాయి. పోటీలను కష్ణా జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు బ్రహ్మాజీ రావు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల ముగింపు సభ ఆదివారం ఈ నెల 10 వ తేది సాయంత్రం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్ధార్థ అకాడెమీ జాయింట్ సెక్రటరీ లలిత్ ప్రసాద్, సినీ నిర్మాత కె.ఎస్. రామారావు పాల్గొంటారని తెలిపారు.

ఘనంగా కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్‌లో శనివారం అత్యంత వైభవంగా శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం నిర్వహించారు. స్థానిక ప్రముఖుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్ కు చెందిన పామ్ హౌస్ లో శనివారం రాత్రి శ్రీ శ్రీ శ్రీ దుర్గా ప్రసాద్ స్వామీజీ పర్యవేక్షణలో శ్రీ వారి కళ్యాణ మహెూత్సవాన్ని జరిపించారు. స్వామి వారి కళ్యాణానికి అవసరమైన పట్టు ప్రస్తాలను పుట్టగుంట సతీష్ కుమార్, రోజా దంపతులు అందజేసి కార్యక్రమ నిర్వహణకు శ్రీకారం చుట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఉత్సవ విగ్రహాలకు పెద్దఎత్తున ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, సాంప్రదాయ పద్ధతిలో వివాహాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు శాస్రోక్తంగా కళ్యాణాన్ని పూర్తి చేశారు. స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు టిటిడి దేవస్థానం నుండి తీసుకువచ్చిన మహా ప్రసాదమైన లడ్డూలను భక్తులకు అందించారు.

ఈ కళ్యాణంలో పుట్టగుంట మురళీ కష్ణమూర్తి దంపతులు, పుట్టగుంట వెంకట సతీష్ కుమార్, బెల్లం సునీల్, జుజ్జురి శ్రీమన్నారాయణ, దండమూడి స్టాలిన్ బాబు, అరుమాళ్ళ శ్రీధర్ రెడ్డి, పెనుమశ్చ శ్రీనివాస రాజు, కారే బుజ్జిబాబు, నల్లూరి బాలరామకష్ణ దంపతులు పాల్గొన్నారు.

రూ.13 కోట్లతో మంచినీటి ట్యాంకర్లు

ఎంపి కేశినేని నాని

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని కేశినేని భవన్ వద్ద శనివారం మైలవరం నియోజకవర్గంలోని 12 గ్రామాలకు మంచినీటి ట్యాంకర్లను ఎంపీ కేశినేని నాని అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ తుపాను సందర్భంగా ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందన్నారను. తరువాత కూడా తుపాను బాధితులు, నష్టపోయిన రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని ఆదుకోవడంలో విఫలమైన జగన్ మోహన్ రెడ్డికి ప్రభుత్వంలో కొనసాగే అర్హత లేదన్నారు. ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని అది చేయడమే ప్రజా ప్రతినిధులుగా మన బాధ్యతన్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో మంచినీటి ఎద్దడి ఉండడంతో ప్రతి గ్రామానికి వాటర్ ట్యాంక్‌ను ఇచ్చే బాధ్యతను తీసుకున్నానని అన్నారు. ఇప్పటికే 120 గ్రామాల వరకు వాటర్ ట్యాంకర్లు అందించామని, ఫిబ్రవరికి నీటి ఎద్దడి మొదలవుతుందని, అందువల్ల మిగిలిన 160 గ్రామాలకు కూడా జనవరిలోగా టాంకర్లు అందిస్తామని తెలిపారు. ఇందుకు రూ.13 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మద్దులపర్వ, అన్నెరావుపేట, రెడ్డిగూడెం, కూనపరాజుపర్వ, రంగాపురం, మైలవరం, పొందుగుల, పుల్లూరు, కె.తాడేపల్లి, జక్కంపూడి, గొల్లపూడి, రాయనపాడు గ్రామాల ప్రజల త్రాగునీటి అవసరార్థం వాటర్ ట్యాంకర్లు అందజేసినట్లు తెలిపారు. మిచౌంగ్ తుపాను రైతాంగ జీవితాలను అతలాకుతలం చేసిందన్నారు. వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, అరటి, బొప్పాయి, మామిడి సహా అన్ని పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. లక్షలాది ఎకరాల్లో పంట నాశనమైందన్నారు. విజయవాడ పార్లమెంట్ పరిధిలో మైలవరం, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో వేల ఎకరాలలో పంట దెబ్బతినిపోయిందన్నారు. వరి రైతు ఎకరానికి రూ.40 వేల వరకు నష్టపోయాడని అన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి రాష్ట్రంలో రైతుల పరిస్థితిని, జరిగిన నష్టాన్ని వివరించానని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా), ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునయ్య, డిప్యూటీ మేయర్ గోగుల రమణ పాల్గొన్నారు.

ఆశాల మహాధర్నాను విజయవంతం చేయండి

యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమల పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఈనెల 14, 15 తేదీల్లో విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగే 36 గంటల మహాధర్నాను విజయవంతం చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల పిలుపునిచ్చారు. నగరంలోని రాణిగారి తోట సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం ఆమె ధర్నా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ ఆశ వర్కర్లకు నేటికీ కనీస వేతనాలు లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనారోగ్యం వస్తే సెలవులు లేవని, వెటర్నరీ లేకపోవడంతో గర్భవతిగా, బాలింతలగా ఉన్నా విధులు నిర్వహించాల్సి వస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 60 ఏళ్లు నిండాయనే పేరుతో వట్టి చేతులతో ఆశ వర్కర్లను ఇళ్లకు పంపడం దుర్మార్గమన్నారు. ఇటీవల కాలంలో అనారోగ్యం, వివిధ కారణాలతో చనిపోయే ఆశాల సంఖ్య పెరిగిందన్నారు. కానీ వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందడంలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులనే పేరుతో వారికి సంక్షేమ పథకాలను మంజూరు చేయడంలేదని, చివరికి భర్త చనిపోతే ఇచ్చే వితంతు పెన్షన్ కూడా నిలిపివేయడం సిగ్గుచేటని అన్నారు. ఈనేపథ్యంలో ఆశ వర్కర్లకు కనీస వేతనాలు, మెటర్నిటీ, మెడికల్, సాధారణ సెలవులు, జీవితంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, చనిపోయిన ఆశ వర్కర్లకు రూ.10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, 60 ఏళ్లు నిండిన వారికి రిటైర్మెంట్ సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, చనిపోయిన ఆశ వర్కర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఎఎన్‌ఎం, జిఎన్‌ఎం అయిన ఆశ వర్కర్లకు ఎఎస్‌ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.పద్మ, అరుణ, శోభారాణి, దుర్గా, దుర్గా భవాని పాల్గొన్నారు.



అర్హతే ప్రామాణికం - ప్రతిఒక్కరికీ సంక్షేమం

రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

ప్రజాశక్తి - విజయవాడ : 'అర్హతే ప్రామాణికం – ప్రతిఒక్కరికీ సంక్షేమం' నినాదంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 36వ డివిజన్ 196వ వార్డు సచివాలయం పరిధిలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. స్థానిక కార్పొరేటర్ బాలి గోవింద్‌తో కలిసి బావాజీపేటలో ఎమ్మెల్యే పర్యటించారు. 347 ఇళ్లను సందర్శించి ప్రజల నుంచి అర్జీలు, సూచనలు స్వీకరించారు. దేశంలోనే సంక్షేమ కార్యక్రమాలను శాచ్యురేషన్ విధానంలో గడప గడపకు చేరవేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని మల్లాది విష్ణు అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పులపా కష్ణ, రామకష్ణ, రెడ్యం ఆర్కే తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలతో వికలాంగుల పెన్షన్ ?

జిజిహెచ్ కేంద్రంగా దందా !!

ప్రజాశక్తి - వీరులపాడు : నకిలీ వికలాంగుల ధృవీకరణ ప్రతాలతో పెద్దఎత్తున ప్రభుత్వ నిధులు స్వాహా చేస్తున్నట్లు తెలిసింది. పెన్షన్ మంజూరుకు విజయవాడ ప్రభుత్వాస్పత్రి కేంద్రంగా నకిలీ వికలాంగుల ధృవీకరణ పత్రాల దందా సాగుతున్నట్లు తెలిసింది. ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలంలోని పలు గ్రామాల్లో వీటి ఆధారంగా వికలాంగుల పెన్షన్ మంజూరు చేయించుకున్నట్లు తెలిసింది. సుమారు 200 మంది వరకు నకిలీ పత్రాలతో పెన్షన్ మంజూరు చేయించుకున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక్కో ధృవీకరణ పత్రానికి రూ.10 వేల నుండి రూ.15 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఓ అధికారి ఆయా మండలాల్లో తనకు తెలిసిన వ్యక్తుల ద్వారా ఈ దందా సాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై విచారణ జరపాలని కోరుతున్నారు.

కొవ్వూరు రైల్వే స్టేషన్లో రైళ్లను పునరుద్ధరించండి

కేంద్ర మంత్రికి రాష్ట్ర హోంమంత్రి వినతి

ప్రజాశక్తి - విజయవాడ : కరోనా సమయంలో లాక్‌డౌన్ దష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా కొవ్వూరు రైల్వేస్టేషన్లో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత విజ్ఞప్తి చేశారు. శనివారం రాష్ట్ర పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రిని తానేటి వనిత విజయవాడలో కలిసి ఈ మేరకు ఆయా రైళ్ల వివరాలతో ప్రత్యేక లేఖ అందజేశారు. కొవ్వూరు రైల్వేస్టేషన్లో రెగ్యులర్‌గా నిలుపుదల చేయాల్సిన రైళ్లను నిలుపుదల చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, తిరుపతి వెళ్లే ప్రయాణీకులు మరింతగా అగచాట్లకు గురవుతున్నారని, వ్యయ ప్రయాసలకు గురై రాజమహేంద్రవరం వెళ్లి రైళ్లు ఎక్కాల్సి వస్తోందని వివరించారు. కొవ్వూరు రైల్వేస్టేషన్ కొవ్వూరు, పోలవరం, గోపాలపురం నియోజకవర్గాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటుందని వివరించారు. కరోనా లాక్‌డౌన్ అనంతరం 4 రైళ్లను మాత్రమే పునరుద్ధరించారని, మరో 9 రైళ్లను పునరుద్దరించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈవిజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. రైళ్ల పునరుద్ధరణకు తన వంతు కషి చేస్తానని హామీ ఇచ్చారు.

మొదటిపేజీ తరువాయి

మిర్చిని ముంచిన మిచౌంగ్

20వేల హెక్టార్లలో మిరప సాగు చేపట్టారు. జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లో దీని సాగు ఎక్కువుగా ఉంటుంది. పెనుగించిప్రోలు, వత్సవాయి మండలాల్లో అయితే 60 శాతం రైతులు మిరిప సాగు చేపట్టారు. ఈ ఖరీఫ్ సీజన్లో వర్షాలు లేకపోడం వల్ల తడుల కోసం రైతులు నానా అవస్థలు పడ్డారు. సాగర్ జలాలు అందుబాటులో లేక ఇబ్బంది పడ్డారు. బోర్లు, బావుల్లో కూడా నీరు తగ్గిపోయింది. దీంతో ట్యాంకర్లతో నీరు తెప్పించుకొని మిరప పంటకు అందించారు. మరి కొంతమంది రైతులు బిందెలతో నీళ్లు పోసి పంటను పెంచారు. మరి కొంత మంది రైతులు ఖర్చుకు వెనుకాడకుండా స్ప్రింక్లర్లు పెట్టి సాగు చేపట్టారు. ఇలా ఎకరానికి సగటున దాదాపు లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇంత ఖర్చు పెట్టి సాగుచేసిన పంట చేతికొచ్చే సమయానికి నీట మునిగింది. జిల్లా వ్యాప్తంగా మిచౌంగ్ తుపాను ప్రభావానికి దాదాపు 2వేల హెక్టార్లలో మిరప పంట నీటి పాలైంది. దీంతో దిగుబడులు తగ్గడమే కాకుండా, పంట నీటి మునగడంతో కాయ రంగు మారి ప్రమాదం ఉందని, దీంతో ధరలు రావని రైతులు ఆందోళనలు చెందుతున్నారు.

తుపాను బాధిత రైతులను ఆదుకోవాలి

వంశీమోహన్‌ను సిపిఎం నేతలు కలిసి రైతులకు జరిగిన నష్టాన్ని వివరించారు. వెంటనే ప్రభుత్వం ఎన్యూమనేషన్ చేయాలని, తడిసిన, మొక్కలు వచ్చిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె) ద్వారా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పొలాల్లో నిల్వ ఉన్న నీటిని మోటార్లతో తోడించాలని కోరారు. దీనిపై ఎంఎల్ఏ వంశీ స్పందిస్తూ ఎన్యూమరేషన్ చేయించి ధాన్యాన్ని కొనుగోలు చేయిస్తామని, నిల్వ ఉన్న నీటిని వెంటనే మోటార్లతో తోడించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.వి.కష్ణతోపాటు సిపిఎం మండల కార్యదర్శి మాతంగి ఆంజనేయులు, పి.నైనవరం శాఖ కార్యదర్శి నట్టు శ్రీనివాసరావు, ఎ.వెంకటేశ్వరరావు, ఎస్.బుజ్జి, పి.రమేష్, ఎం.నాగమల్లేశ్వరరావు, ఎం.అజయ్ కుమార్, రైతులు డి.సాంబశివరావు, పి.వెంకటేశ్వరరావు, ఎం.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

AMRITA SAI INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY (AUTONOMOUS)
Approved by AICTE, New Delhi
Permanently Affiliated to JNTU Kakinada, SBTET AP
Amrita Sai Nagar, Paritala, Kanchikacherla (MD), Krishna (Dt.)
Web: www.amritasai.org.in; Mail: asist@amritasai.org.in
Toll Free 1800 1212 369, 9948230222, 9490797539

ICET -2023 SPOT ADMISSIONS

There are few vacancies for Institutional Spot Admissions for the year 2023-24.

Candidates who have not taken admission so far and desirous for admission in MBA, MBA (Health care and Hospital management) and MCA courses, have to attend the institutional spot admissions at 10:00 AM on 12/12/2023 i.e, Tuesday in the college with all the original certificates. Seats will be allotted as per the norms of the Convener A.P-ICET-2023 (Admissions). Candidates admitted under spot admission are not eligible for Tuition Fee Reimbursement.

Date:09/12/2023 Sd/- *Secretary & Correspondent*

కోటయ్య ఆశయాలను కొనసాగించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మాజీ పార్లమెంట్ సభ్యులు, ఎంఎల్ పార్టీ నాయకులు దివంగత సంకాబుచ్చి కోటయ్య ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించడమే ఆయనకు ఘనమైన నివాళి అని విరసం ఉభయ తెలుగు రాష్ట్రాల కార్యదర్శి కాసిం తెలిపారు. శనివారం అవనిగడ్డ ఎస్‌బికె భవనంలో 'దివిసీమ దివిటీ' పేరుతో చోటే రచించిన బుచ్చి కోటయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సంఘపరివార ఆగడాలు హిందూ మతోన్మాద విద్వేష రాజకీయాలు హెచ్చరిల్లిపోతున్న నేపథ్యంలో బుచ్చు కోటయ్య నమ్మిన కమ్యూనిజాన్ని సిద్ధాంతాలను ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1919లో బుచ్చి కోటయ్య పుట్టినప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం రౌలెట్ చట్టం పేరుతో భారత ప్రజలపై కొనసాగించిందో ఈనాడు బిజెపి ప్రభుత్వం పేరు మార్చి ఉప చట్టం ద్వారా ప్రజలను ప్రజాస్వామిక వాదులను అంచివేస్తుంది అన్నారు. ఈ సమాజాన్ని మార్చాలని సమాజంలో అసమానతలను రూపుమాపటం ద్వారా నూతన సమాజాన్ని నిర్మించగలమని బుచ్చి కోటయ్య నమ్మారన్నారు. 19 70లోనే ఆయన సమాజంలో బ్రాహ్మణీయ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజలను మమేకం చేసి చైతన్యపరిచి ఉద్యమించారన్నారు. దోపిడీ కులాలను గుర్తించడం ద్వారా శ్రామిక వర్గ రాజకీయాలను శ్రామిక వర్గ కులాలకు అండగా ఆయన నిలబడ్డారన్నారు. వ్యవస్థ లో కూడా ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దీనిని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం కోసం బుచ్చి కోటయ్య వర్గ పోరాట రాజకీయ విశ్వాసాలే శిరోధార్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తోలుత ఎర్రజెండాను ఆవిష్కరించారు అనంతరం బుచ్చి కోట చిత్రపటాని కి మతవీరులు గుత్తికొండ నమశ్శివాయ కుమారుడు రవీంద్రనాథ్ ఠాగూర్ అద్దంకి లక్ష్మయ్య కుమార్తె మహాలక్ష్మి లు పూలదండలు వేసి నివాళులర్పించారు. చూటే అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో విరసం అధ్యక్షులు అరసవల్లి కృష్ణ, లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకులు డి హరినాథ్, దివి ఏరియా నాయకులు మారిపోయిన పులిందర్రావు, న్యాయవాది పరుచూరి రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న చేస్తున్న దృశ్యం

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మచిలీపట్నం వాసి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం కు చెందిన ప్రముఖ కెమెరామెన్ పోతన ఓం ప్రకాష్ కు శనివారం న్యూఢిల్లీలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో పేరు నమోదు అయింది. ఈ సందర్భంగా అవార్డు పొందినందుకు రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ శుభాకాంక్షలు తెలియజేశారు. పోతన ఓం ప్రకాష్ తెలుగు సినీ రంగంలోనూ టివి రంగంలో చూపిన ప్రతిభ ని ఇండియా వరల్డ్ బుక్ లో రికార్డు కావడం మచిలీపట్టణం కి గర్వ కారణమన్నారు. సింగిల్ షాట్ 26 నిమిషాల చిత్రీకరణ తో ఈ అవార్డు లభించింది అని బాలాజీ తెలిపారు. మచిలీపట్నం డివిజన్ ఫోటో మరియు వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేషు కార్యదర్శి అనంత్ అభినందించారు.

కంకిపాడులో 'భవిష్యత్‌కు గ్యారెంటీ'

ప్రజాశక్తి-కంకిపాడు : మండలంలోని కంకిపాడులో 172,178 బూత్‌లలో టిడిపి నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బూత్ కన్వీనర్ గోగినేని వెంకట రమణ రావు, టిడిపి నాయకులు కొండా నాగేశ్వరరావు, అన్నవరపు శివపార్వతి , యూనిట్ ఇంచార్జ్ పులి శ్రీనివాసరావు, పత్తి తిరుపతిరావు పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న దృశ్యం

సచివాలయం, ఆర్‌బికె నిర్మాణాలు పూర్తి : సర్పంచ్

ప్రజాశక్తి-పమిడిముక్కల : మండల పరిధిలోని తాడంకి సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ నిర్మాణాలు పూర్తి య్యాయని, త్వరలో వాటిని ప్రజలకు అందు బాటులోకి వస్తావని గ్రామ సర్పంచ్ జంపాన ధనలక్ష్మి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతు న్నాయన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ గతంలో తాడంకి గ్రామంలో గడపగడప కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులు పరిశీలించారన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తూ నిర్మాణాలు త్వరితగతిన పూర్తయేలా చేస్తోందన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాల పూర్తితో ప్రజలకు పారదర్శక పాలన అందుతుందన్నారు. జడ్‌పిటిసి ఏనుగ వెంకటరమణ

డ్రైన్‌లో పూడికతీత

ప్రజాశక్తి-ఉయ్యూరు : పూడుకుపోయిన డ్రైన్లు, మురుగు కాల్వల ద్వారా పొలాల్లో ముంపు నీరు పోక పంట నష్టపోతున్నామని రైతుల అభ్యర్ధనమేరకు స్పందించి మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రొ క్లెయిన్ ఏర్పాటుచేసి నాగన్నగూడెంలో శనివారం డ్రైన్ పూడిక తీత పనులు చేపట్టారు. మురుగు కాల్వలు నిర్వహణకు నోచుకోక పోవడంతో తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు పొలాల్లో నీరు పోయేమార్గం లేక పంటలు నీటిలో నానుతున్న పరిస్థితుల్లో పట్టించుకున్నవారు లేరని రైతులు బోడేప్రసాద్కు మొర పెట్టుకున్నారన్నారు స్పందించిన ఆయన ప్రొక్లెయిన్ ఏర్పాటుచేసి సహాయ పడుతున్నారని పార్టీనాయకులు పేరేపి నరేష్, చిరంజీవి తెలిపారు.

ఉద్యోగులు ఐక్యతతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి.చల్లపల్లి.ప్రభుత్వ ఉద్యోగులు ఐక్యతతో ముందుకు సాగాలని ఏపీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు ఉల్లి కృష్ణ అన్నారు. శనివారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో చల్లపల్లి ఎన్జీఓ యూనిట్ కార్యవర్గ సమావేశం జరిగింది. చల్లపల్లి యూనిట్ అధ్యక్షులు తోట సుధాకరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతన కార్యదర్శిగా పేర్ని మాధవేంద్రరావు, నూతన ఉపాధ్యక్షులుగా కే.రామకోటేశ్వర రావు, రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమప్రకాష్, జిల్లా సెక్రటరీ వెంకటేశ్వర రావు వ్యవహరించారు. అసోసియేట్ అధ్యక్షులు పూసపాటి బ్రహ్మం, ఉపాధ్యక్షులు ఎన్.బాబూరావు, కోశాధికారి విజయకుమార్, జాయింట్ సెక్రటరీలు రాంబాబు, ఏ.శ్రీనివాస రావు, మహిళా జాయింట్ సెక్రటరీ ఎం.వనజ, సంఘ సభ్యులు హాజరయ్యారు.

మృతుని కుటుంబానికి పిఎసిఎస్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి మోపిదేవి : మరణించిన మృతుని కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం పిఎసిఎస్ తరపున నగదు అందజేశారు. మోపిదేవి మండల పరిధిలోని నాగాయతిప్ప పంచాయితీలోని పోలిగానిలంక గ్రామానికి చెందిన చిట్టిమోతు పెద బాబూరావు మరణించారు. మతునికి గ్రామంలోని సొసైటీలో సభ్యత్వం ఉన్నది. మతుని కుమార్తెకు పిఎసిఎస్ చైర్ పర్సన్ గరికిపాటి గోవిందరాజులు రూ. పదివేల రూపాయల నగదును సొసైటీ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి), పంచాయతీ పాలకవర్గ సభ్యులు పుప్పాల సతీష్ బాబు (నాని) పాల్గొన్నారు.

కంప్యూటర్ కోర్స్ పుస్తకాలను ప్రిన్సిపాల్ కు అందజేస్తున్న శ్యామ్ కిషోర్ నాయుడు

జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల రావును ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పార్టీ నాయకులు చందు శనివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రభాకరరావుకు నివాళి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జనసేన పార్టీ నాయకుడు, రాధా రంగ డు జాయింట్ సెక్రెటరీ బుల్లా త్యాగరాజు (కింగ్) తండ్రి బుల్ల ప్రభాకర్ రావు పెద్దకర్మ కార్యక్రమానికి గుడివాడ నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ప్రభాకర్ రావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా జనసేన పార్టీ నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు అవనిగడ్డ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అందే శ్రీరామ్ మూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల రాఘవులు, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు కోసూరు రామాంజనేయులు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ గౌస్, పాల్గొన్నారు

వికసిత్ భారత్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : వికసిత్ భారత్ యాత్రలో భాగంగా మచిలీపట్నం మండలం అరిసేపల్లి గ్రామంలో ని చిట్టి పాలెం గ్రామ సచివాలయం ముందు శనివారం కేలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో తాళ్లపాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుస్వర, ఎంపి హెచ్ ఓ కపారావు, సూపర్వైజర్లు శ్రీనివాసరావు, బాల కుమారి ఏఎన్ఎం అంజన 104 సిబ్బంది మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉయ్యూరు : సమాజంలో పేద, బలహీన వర్గాలకు కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు ఎపీడీవో విమాదేవి అన్నారు. పెదఓగిరాల, ఆకునూ రులో శనివారం భారత్ వికసిత్ సంకల్పయాత్ర నిర్వహించి 4 కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పథకా లను వివరించారు. ఈసందర్భంగా గ్రామాలలో యాత్ర నిర్వహించి, వద్దులను సత్కరించారు. పెదఓగిరాల సర్పంచ్ లక్ష్మి, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి కల్యాణ మహోత్సవాలు

ప్రజాశక్తి – గుడివాడ : స్థానిక శ్రీరాం పురంలోని శ్రీ అన్న పూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర శ్రీ బాల గణపతి స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకుని శని వారం శివపార్వతుల శాంతి కల్యాణ మహో త్సవాలు అత్యంత వైభంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ పీటలపై 108 మంది దంపతుల జంటలు కూర్చుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శైవాగమ శాస్త్ర ప్రకారం వేద పండితుల పర్యవేక్షణలో స్వామివారి కల్యాణ వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక కల్యాణార్థం, మానవాళి హితం కోరుతూ కార్తీక మాసంలో స్వామివారి శాంతి కల్యాణ వేడుకలను నిర్వహిస్తున్నామని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.

పుస్తకాలు బహూకరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ కోర్స్ చదువుతున్న విద్యార్థులకు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు పుస్తకాలు బహూకరించారు. శనివారం కళాశాలను సందర్శించిన ఆయన కళాశాలలో కంప్యూటర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను కలసి ప్రిన్సిపాల్ డి ఉమారాణి చేతుల మీదుగా పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

వేణుగోపాల్‌కు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జనసేన పార్టీ ఉమ్మడి

అన్నదాత ఆవేదన

సముద్ర తీరం విస్తారంగా ఉన్న కృష్ణాజిల్లాపై తుఫానుల ప్రభావం ఎక్కువగా ఉంటోంది. గత ఏడాది మాండూస్... ఈ ఏడాది జులైలో ఒకటి... తాజాగా డిసెంబర్‌లో మిచౌంగ్ తుఫానులు విరుచుకుపడ్డాయి. ఈ విపత్తులన్నిటికి అన్నదాత అతలాకుతలం అవుతున్నారు. ఏటా తుఫానులు చుట్టుముట్టి చెతికొచ్చే పంటను నీటి పాలు చేస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ విధానాలు కారణంగా వ్యవసాయం జూదంగా మారి పోయిందని రైతులు, కౌలు రైతులు వాపోతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోతున్న అన్నదాతలు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు.

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటి నుంచి రైతులు ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. డ్రయిన్లు, పంట కాల్వలు కనీస నిర్వహణ విస్మరించడంతో జులై చివరి వారంలో కురిసిన భారీ వర్షాలకు నీరు కదలక జిల్లాలోని 1.25 లక్షల ఎకరాల్లోని పంటలు నిలువునా మునిగాయి. ఎందుకు పనికిరాకుండా పోయాయి. ఎకరాకు 15 వేల వరకు ఖర్చు పెట్టిన రైతులు, కౌలు రైతులకు ప్రభుత్వ సాయం చిల్లిగవ్వ అందలేదు. మరోసారి అప్పులు చేసి సాగు ప్రక్రియను ప్రారంభించారు. రెండో సారి నారు పోసి నాట్లు వేశారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షాలు తక్కువగా కురవకపోవడం, కాలువలకు నీరు తగినంత విడుదలవ్వక పోవడంతో పంటలను సంరక్షించుకోవడానికి అష్టకష్టాలు పడ్డారు. తీరా పంట చేతొకొచ్చే సమయంలో మిచౌంగ్ తుఫాను రైతులను నిండా ముంచింది. దీని ప్రభావం డిసెంబర్ మూడు నుంచి ఐదో తేదీ రాత్రి వరకు తీవ్రంగా ఉంది. జిల్లాలో 2, 64, 036.23 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనాలు రూపొందించారు. దీనిలో అత్యధికంగా వివిధ దశల్లో వరి పంట 2,58,009.46 ఎకరాలు నీట మునిగింది.

7 వీక్షణం

కరోనా తర్వాత కాలంలో ఎరువులు, పురుగుమందులు, డీజిల్ ఖర్చులు అన్ని పెరిగిపోవడంతో పంటల పెట్టుబడి వ్యయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది. ఈ ఏడాది ఎకరా వరి సాగుకు కోతలకు ముందు రూ.30 వేలకుపైగా కోత తర్వాత రూ.36 వేల వరకు ఖర్చయింది. జులైలో పంట దెబ్బతిని తిరిగి నాట్లు వేసిన వారికి రూ.40 వేలకుపైగా పెట్టుబడి అయింది. మిచాంగ్ తుఫానుకు వివిధ దశల్లో ఉన్న వరి పంట నెలవాలింది. నేలవాలిన వరితోపాటు కోత కోసి పనలపై ఉన్న వరి పొలాలు నీట మునిగాయి. కంకుల నుంచి మొలకలొస్తున్నాయి.

ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూపులు

భారీగా నష్టపోయిన రైతాంగం ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా పరిహారాన్ని పెంచి ఇవ్వాల్సి ఉంది. అలాగే గత విపత్తు సమయాల్లో పరిహారం చెల్లింపులో చోటు చేసుకున్న లోపాలు జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. గత ఏడాది మాండూస్ తుఫానుకు జిల్లాలో లక్షల ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. జిల్లాలోని80 శాతం విస్తీర్ణంలోని వ్యవసాయ భూములను 1.80లక్షల మంది కౌలు రైతులు సాగు చేస్తున్నారు. భూ యజమానులు అంగీకరిస్తేనే సిపిఆర్‌సిలు ఇవ్వాలనే నిబంధనలు ఉండటంతో వాస్తవ సాగుదారులుగా ఉన్న కౌలు రైతుల్లో అత్యధికులకు సిసిఆర్‌సిలు అందలేదు. గత విపత్తు సమయాల్లోనూ అత్యధికంగా ఉన్న కౌలు రైతులకు ప్రభుత్వ సాయం కోసం అందకుండా భూ యజమానుల ఖాతాల్లోనే జమయింది. తడిచిన ధాన్యం అమ్మకానికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలు నిర్ణయించిన ధరకే మిల్లర్లు కొంటారని ప్రభుత్వం చెప్పిన మాటలు ఆచరణకు నోచుకోలేదు. మిల్లర్లు అడిగిన నిర్ణయించిన ధరకే రైతులు, కౌలు రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వచ్చింది. సగటున 75 కిలోల బస్తాకు రూ.300 నుంచి 400 వరకు రైతులు కోల్పోయారు. మిల్లర్లు అడిగిన ధరకే అమ్ముకోవాల్సి వచ్చింది. విపత్తుకు నష్టపోయిన రైతులు, కౌలు రైతులందరికి సాయం అందించడానికి... ధాన్యం సేకరణలోనూ రైతులు, కౌలు రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

-డిఎస్ఆర్‌వి ప్రసాద్

నేడు నెట్‌బాల్ పురుషుల జట్టు ఎంపిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ అసోసియేషన్ అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ సీనియర్ పురుషుల జట్టు ఎంపికలు ఈ నెల 10వ తేదీ నిర్వహిస్తున్నట్లు కమిటీ కన్వీనర్ బి.విక్రమ్ ఆదిత్య రెడ్డి తెలిపారు. ఎంపికైన జట్టు హర్యానాలో ఈ నెల 14 నుండి 17 వరకు జరుగనున్న 41వ సీనియర్ జాతీయస్థాయి నెట్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటుందన్నారు. ఆసక్తి కల క్రీడాకారులు 10వ తేదీ ఉదయం 10గంటలకు గుంటూరులోని బి.ఆర్.స్టేడియం, నెల్లూరు జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాలలో రిపోర్ట్ చేయాలన్నారు. క్రీడాకారుల సౌకర్యార్థం రెండు చోట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో డిపో కౌన్ టి ఆధ్వర్యంలో దిలీప్, శశి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం వైసిపి జగ్గయ్యపేట పట్టణ మాజీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్ ప్రారంభించారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో 40 జట్లు పోటీపడుతున్నాయి. మొదటి బహుమతి రూ.20,116లు నల్లమోతు శ్రీరామ్, కోలపల్లి తేజ్ కిరణ్, పాకలపాటి సుహాస్ అందజేస్తారన్నారు. నూకల రవి జ్ఞాపకార్థం ద్వితీయ బహుమతి రూ.10,116లు, మాడుగుల జాన్ జ్ఞాపకార్థం తతీయ బహుమతి రూ.5,116లు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో ఓవరాల్ చాంప్ కెబిఎన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల బాక్సింగ్ పోటీల్లో కెబిఎన్ కళాశాల ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ వి.నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో శనివారం క్రీడాకారులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. తమ కళాశాల బాక్సింగ్ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించినట్లు తెలిపారు. పురుషుల విభాగంలో ద్వితీయస్థానం దక్కించుకుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. మహిళ విభాగంలో ఒకరు, పురుషుల విభాగంలో ఐదుగురు పాల్గొనగా వెళ్లిన క్రీడాకారులందరూ మెడల్స్ సాధించారని తెలియజేశారు. తమ కళాశాల మహిళా బాక్సర్ వి.రక్షిత ఉత్తమ బాక్సర్‌గా అంతర్వేద కళాశాల పోటీల్లో నిలబడటమే కాకుండా బంగారు పతకం సాధించిందని తెలిపారు. తమ కళాశాల నుంచి ఈ రక్షిత (80 కిలోలు) బాజీ బాబా (60), కె. కిరీటి (65), జి. సోను భార్గవ్ (86), బి. పద్వి కష్ణ (80), ఎ.జ్యోతి శరవణ్ కుమార్ (51) లలో గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయం తరుపున త్వరలో చండీగఢ్ యూనివర్సిటీలో జరగబోవు అఖిలభారత, అంతర్ విశ్వవిద్యాలయాల బాక్సింగ్ పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ టి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ పిఎల్ రమేష్, డాక్టర్ వెంకటేశ్వరరావు క్రీడాకారుల్ని, వారిని ప్రోత్సహించిన కళాశాల వ్యాయామ విభాగాధిపతి బి, హేమచంద్రరావును అభినందించారు.

బాక్సింగ్ విజేతలతో కెబిఎన్ కళాశాల యాజమాన్యం

విజయవంతంగా చిన్నపిల్లల గుండె సర్జరీలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఆంధ్రా హాస్పటల్, హీలింగ్ లిటిట్ హార్ట్స్ యూకె చారిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఇప్పటివరకు 3,500 ఉచితంగా చిన్నపిల్లల గుండె సర్జరీలు విజయవంతంగా నిర్వహించినట్లు ఆంధ్రా హాస్పటల్ డైరెక్టర్, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ పివి.రామారావు తెలిపారు. శనివారం సూర్యారావుపేటలోని ఆంధ్రా హార్ట్ అండ్ బ్రెయిన్ హాస్పటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ పీవీ రామారావు మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఆంధ్ర హాస్పిటల్స్‌లో హీలింగ్ లిటిల్ హార్ట్స్, యుకె చారిటీ సౌజన్యంతో 27వ ఉచిత పిల్లల గుండె సర్జరీల క్యాంపు ఈ నెల 4నుంచి 9వ తేదీ వరకు జరిగింది. డా.సెర్బన్ స్థాయిక యూనివర్సిటీ హాస్పిటల్ బ్రిస్టల్ ఎన్.హెచ్.ఎస్. ఫౌండేషన్ ట్రస్ట్, యూకె, డా రవీంద్ర, కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ ఇంటెన్సివిస్ట్, సౌమ్య, ఆక్టావియా, లీనా తదితరులు రాయల్ బ్రోమ్స్ టౌన్ హాస్పిటల్, యూకె నుంచి ఇక్కడకు వచ్చి హార్ట్ అండ్ బ్రెయిన్ ఆంధ్ర హాస్పిటల్స్ డా.దిలీప్, కార్డియాక్ సర్జన్ కలిసి, ఆంధ్ర హాస్పిటల్స్‌లో 15 మంది చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్లు నిర్వహించారు. అత్యంత క్లిష్టమైన గుండె జబ్బులు - ట్రాన్స్ పోసిసస్ ఆఫ్ గ్రేట్ ఆర్టరీస్, టెట్రాలజి ఆఫ్ ఫాలో ఆబ్సెంట్ పల్మనరీ వాల్వ్, టెట్రాలజి ఆఫ్ ఫాలో డబుల్ అవుట్లెట్ రైట్ వెంట్రికల్, రిపేర్ అఫ్ అబ్బెయిన్స్ అనామలీ, పార్షియల్ అనోమలీస్ పల్మనరీ వీనస్ డ్రైనేజ్, ఫాంటన్ సర్జరీ, కోయ ర్క్ టేషన్ ఆఫ్ అయోర్టా, పల్మనరీ వాల్వ్ రీప్లేస్మెంట్, ఇతర క్లిష్టమైన గుండె ఆపరేషన్లు ఈ క్యాంపులో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక పిల్లల కార్డియాక్ సర్జరీలు నెలకు 50 నుంచి 60 ఆపరేషన్లు చొప్పున సంవత్సరానికి 600 పిల్లల గుండె ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. క్యాంపులో డా.ఎమ్.బి.వి.ప్రసాద్, హైదరాబాద్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ కూడా ఆర్థిక సహాయం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సరిగా ఇన్ని పిల్లల గుండె ఆపరేషన్లు విజయవంతంగా చేయటానికి ఆంధ్ర హాస్పిటల్స్ డా.విక్రమ్ ఆధ్వర్యంలో పిడియాట్రిక్ కార్డియాలజీ టీం, నవజాత శిశువుల, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ టీమ్స్ సమన్వయంతోనే సాధ్యపడిందని డాక్టర్ పి.వీ.రామారావు తెలిపారు. ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్ర హాస్పటిల్స్, హీలింగ్ లిటిల్ హార్ట్స్, యూకె డాక్టర్లు, నర్సులు, వైద్య బందానికి కతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పిల్లల కార్డియాలజిస్ట్, డా. శ్రీమన్నారాయణ, సీనియర్ కార్డియాలజిస్ట్, డా.రమేష్, కార్డియాక్ ఎనస్టిటిస్ట్, డా. కష్ణ ప్రసాద్ పిల్లల కార్డియాక్ ఇంటెన్సివిస్ట్, డా. ప్రియ పిల్లల కార్డియాక్ ఇంటెన్సివిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ చేయించుకున్న చిన్నారులతో వైద్యులు

బ్యాడ్మింటన్ టోర్నీలో అమ్రిత సాయి ప్రతిభ

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు జె.యన్.టి.యు కాకినాడ నిర్వహించిన సెంట్రల్ జోన్ బ్యాడ్మింటన్ పోటీల్లో తతీయ బహుమతి కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ శనివారం తెలిపారు. ఏలూరు సర్‌సిఆర్ రెడ్డి కళాశాల వేదికగా, జె.యన్.టి.యు కాకినాడ నిర్వహించిన సెంట్రల్ జోన్ బాడ్మింటన్ పోటీలలో మొత్తం 5 జిల్లాల నుండి 35 టీమ్స్ పోటీ పడగా, అమ్రిత సాయి బాడ్మింటన్ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయిలో సత్తా చాటడం గర్వకారణం అని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె.రామ్మోహన రావు అన్నారు. ఈ పోటీల్లో తతీయ స్థానం కైవసం చేసుకున్న అమ్రిత సాయి కళాశాల బాడ్మింటన్ టీం మెంబెర్స్‌కు, టోర్నమెంట్ నిర్వాహకులు ప్రశంస పత్రాలతో పాటు కప్ అందజేశారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ మాట్లాడుతూ తమ కళాశాల లో విద్యార్థులకు అకాడమిక్స్‌తో పాటు క్రీడల్లో కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, దీని ఫలితంగా అద్భుత విజయాలు సాధించడంతో పాటు యూనివర్సిటీ స్థాయిలో రాణిస్తున్నామని తెలిపారు. విజయం సాధించిన బాడ్మింటన్ టీం విద్యార్థులను సెక్రటరీ కరస్పాండెంట్ కె. రామ్మోహనరావు, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి, ఫీజికల్ డైరెక్టర్స్ పి.శ్రీనివాసరావు, పి.శివరామకష్ణ, అన్ని విభాగాల అధిపతులు అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ఎం.శశిధర్

వినతిపత్రం అందజేస్తున్న దశ్యం

కోర్టు భవనం పనులపై వినతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని నూతన కోర్టు బిల్డింగ్ పనులు నిమిత్తం కేశినేని శ్రీనివాస్ నానిని నందిగామ బార్ అసోసియేషన్ న్యాయవాదులు శనివారం కలిశారు. కాంపౌండ్ వాల్, డ్రైనేజీ పనుల కోసం ఎంపి నిధులు మంజూరు చేయాలని కోరారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్ నానికి వినతిపత్రం అందజేశారు. కోర్టు పనుల గురించి వివరించారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జున రావు, సెక్రెటరీ పి ప్రకాష్ , ఏ జి పి మట్టా ప్రసాద్, మాజీ ఏజీపీ ,బొందలపాటి రామకష్ణ, మన్నెం నారాయణ రావు, ఎక్కిరాల హనుమంతరావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

సాయంలో విఫలం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: తుపాను ప్రభావంతో పంటల నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో వారికి సహాయం అందించడంలో ప్రభుత్వము, అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు విమర్శించారు. టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంటల బీమా డబ్బులు కట్టారా లేదా ఎన్ని లక్షల ఎకరాలకు కట్టారు, ఎంత ప్రీమియం చెల్లించారో తెలియజేయాల న్నారు. 2018-19లో చంద్రబాబు నాయుడు ఫసలు భీమా కట్టిన డబ్బుల మీద 172 శాతం పరిహారం అందించారని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు బోగస్ అని, బస్తా ధాన్యం రూ.1650/- లు అయితే రూ.800 అడుగుతుంటే ఈ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి అవసరమా అన్నారు. 3,569 కోట్లు నష్టపోయిన రైతుల ఖాతాలకు పంటల బీమా డబ్బులు టిడిపి హయాంలో రైతులకు అందించినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.